# Telugu Paper - I

| Time : $2\frac{1}{2}$ Hours ] | PARTS – A & B | [ Max. Marks : 50 |
|---|---|---|

***Instructions :***

1. Answer the questions under **PART - A** on a separate answer book.
2. Write the answers to the questions under **PART - B** on the question paper itself.

| Time : 2 Hrs. ] | PART - A | [ Marks : 30 |
|---|---|---|

**I.** ఈ క్రింది పద్యాలలో <u>ఒక దానికి</u> ప్రతిపదార్థం వ్రాయండి. 4

1. అతఁడట్లొషధ హీనుఁడై నిజపురీ యాత్రా మిళత్కౌతుకో
ద్ధతిఁ బోవన్ సపది స్ఫుటార్తిఁ జరణ ద్వంద్వంబు రాకుండినన్
మతిఁ జింతించుచు నవ్విధం బెఱిఁగి హా! నన్నిట్లు దైవంబ! తె
చ్చితె యీ ఘోరవన ప్రదేశమునకున్ సిద్ధాపదేశంబునన్.

2. ఎవరో మోక్షము నిచ్చువారలని మీకేలా వృథా భ్రాంతి; మీ
వ్యవసాయంబ గడించిపెట్టవలె మీ వాల్లభ్యమున్; మీనమే
ష వివాదంబుల కాలమేగె సమరోత్సాహమ్మునం బేర్చి మీ
భవమున్ ధన్యముఁ జేసికొండు మిము నొంపన్ బుట్టి లేఁడెవ్వఁడున్.

**II.** ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> భావాన్ని వ్రాయండి. 2

3. జ్వలనంబు వాయు వశమున
ధొలఁగుడు జీవనము మాకు దొరకొను గృచ్ఛ్రం
బుల సంశయ యుత కార్యం
బులు గర్తవ్యములు నియతములు వర్జ్యమ్ముల్.

4. గౌళి నాల్క మీది కంటకమ్ములలోన
చిక్కుకొన్నయట్టి చిన్న పురుగు
అంధకార మందు ఆటాడు దీపంబు
మరు నిముసము నందు మడియగలదు.

**III.** ఎ. ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

5. పెక్కు భంగులు వివేకభ్రష్ట సంపాతముల్.

6. మట్టి దివ్వె నిలుచు మాట కల్ల.

బి. ఈ క్రిందివానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

7. ఎవరికి వారే యమునా తీరే.

8. స్వయం కృషి, ఆత్మ విశ్వాసం మానవుని మనుగడకు అత్యంతావశ్యకాలు.

**IV.** ఈ క్రిందివానిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. 2

9. తమ యుదకంబులన్నదులు ............ శుభోదయా!

10. భువనైక ప్రభుడైన ........... జీమూతముల్.

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి, $2 \times 4 = 8$

11. జడివాన వల్ల కలిగిన బాధ లెటువంటివి?

12. జైలు పాలయిన యువకుడు మేఘునితో పలికిన పలుకులేవి ?

13. మహాత్ముడు జాతికిచ్చిన సందేశం ఏమిటి ?

**VI.** ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

14. వింకిల్‌ను ఆశ్చర్యపరచిన వస్తువులేమిటి ?

15. వదరుబోతు, సాక్షి వ్యాసాల తారతమ్యాన్ని వివరించండి.

16. అంబేద్కర్ తన లక్ష్యాలలో ఎలా కృతకృత్యుడయ్యాడు?

**VII.** ఈ క్రింది ప్రక్రియలలో ఒకదానిని గురించి తెల్పండి. 2

17. పీఠిక

18. జీవిత చరిత్ర

www.eenadupratibha.net

Time : $\frac{1}{2}$ Hour ] **PART - B** [Max. Marks : 20

**I.** ఈ క్రింది పద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి రెండు వాక్యాలలో వ్రాయండి. 1

1. సందేశం
2. స్ట్రీట్ చిల్డ్రన్

**II.** ఈ క్రింది గద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి తెల్పండి. 1

3. రంగస్థలంపై సమయస్ఫూర్తి
4. ఊతపదాలు - వ్యర్థ పదాలు

**III.** ఈ క్రింది పద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం తెల్పండి. 1

5. ఓరుగల్లు
6. ప్రవరుని స్వగతం

**IV.** ఈ క్రింది గద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం తెల్పండి. 1

7. అంపకాలు
8. చేనేత దృక్పథం

**V.** ఈ క్రింది పాత్రలలో ఒకదాని స్వభావం తెలపండి. 1

9. జరిత
10. రిప్‌వాన్ వింకిల్

**VI.** ఈ క్రింది వానిలో ఒకదానికి పర్యాయపదాలను వ్రాయండి. 1

11. మేఘము
12. పక్షి

**VII.** ఈ క్రింది వానిలో ఒకదానికి వ్యుత్పత్త్యర్థం వ్రాయండి. 1

13. కూలంకష
14. పవనాంథసులు

**VIII.** ఈ క్రింది వానిలో ఒకదానికి అర్థం వ్రాయండి. 1

15. పూప 16. కరేణువు

**IX.** ఈ క్రింది వానిలో ఒకదానికి నానార్థాలు వ్రాయండి. 1

17. వ్యవసాయం 18. ఘనరసం

**X.** ఈ క్రింది వానిలో ఒక విగ్రహవాక్యాన్ని సమాసంగా కూర్చండి. 1

19. కళికల వంటి దీపాలు
20. దయ అనెడి వర్షం

**XI.** ఈ క్రింది వానిలో ఒక సమాసానికి ఉదాహరణ వ్రాయండి. 1

21. విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం
22. ద్విగు సమాసం

**XII.** ఈ క్రింది వానిలో ఒకదానికి సంధి విడదీసి వ్రాయండి. 1

23. ఎయ్యది
24. వాఙ్మయము

**XIII.** ఈ క్రింది వానిలో ఒకదానికి సంధికార్యం వ్రాయండి. 1

25. అణ్వస్త్రం
26. ముద్దరాలు

**XIV.** ఈ క్రింది వానిలో ఒక దానికి వికృతి రూపం వ్రాయండి. 1

27. ముకుళము
28. ప్రతిజ్ఞ

**XV.** ఈ క్రింది వానిలో ఒకదానికి ప్రకృతి రూపం వ్రాయండి. 1

29. వడ్డి
30. కబ్బము

**XVI.** ఈ క్రింది పద్యపాదానికి లఘు గురువులు గుర్తించి గణ విభజన చేయండి. 1

31. శ్రీ గురియింప సంగరము సేయుదు ద్రోయుదు మాతృ దుఃఖమున్.

..............................................

**XVII.** ఈ క్రింది వానిలో ఒక పద్యానికి లక్షణం వ్రాయండి. 2

32. శార్దూలము
33. తేటగీతి

**XVIII.** ఈ క్రింది పద్యపాదాలలో గల అలంకారాన్ని గుర్తించండి. 1

34. దిక్కరిణీ బృంద మొక్కట యీనిన పిల్లలు దివిఁ బ్రసరిల్లెననగ

..............................................

**XIX.** ఈ క్రింది వానిలో ఒక అలంకారానికి లక్షణం వ్రాయండి. 1

35. ఉపమాలంకారము
36. ఛేకానుప్రాసము

www.eenadupratibha.net